దశ-దిశ

జనవరి 30, 2023

దినఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మంచి జరుగుతుంది. మీ ప్రయత్నాలు ఆశించిన ఫలితాన్నిస్తాయి. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగిపోతాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. మిత్రులకు చేసే సహాయం వల్ల మేలు జరుగుతుంది. వివాదాలకు దూరంగా ఉండండి. చాలా కాలంగా బాధపెడుతున్న కుటుంబ సమస్య పరిష్కారమవుతుంది.

వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)

దూర ప్రాంతంలో ఉన్న ఒక మంచి సంస్థ నుంచి వేరే ఉద్యోగానికి ఆఫర్ వస్తుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. వ్యాపారంలో ఇబ్బందులు తప్పకపోవచ్చు. గృహ, వాహన యోగాలున్నాయి. ఆర్థికంగా కలిసి వస్తుంది. ఒక శుభవార్త ఉత్సాహాన్నిస్తుంది. కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మిథునం (మృగశిర 3,4, ఆర్ద్ర , పునర్వసు 1,2,3)

చాలావరకు కాలం అనుకూలంగా ఉంది. పట్టుదలగా పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగంలో కొన్ని సమస్యల నుంచి బయటపడతారు. అధికారులు అదనపు బాధ్యతలు అప్పగిస్తారు. ఖర్చులకు కళ్లెం వేయండి. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. ఇంట్లో శుభం జరుగుతుంది. స్పెక్యులేషన్ పెద్దగా లాభించకపోవచ్చు.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ముఖ్యమైన పనుల మీద శ్రద్ధ పెట్టాలి. ఉద్యోగ జీవితం పరవాలేదు కానీ, వృత్తి, వ్యాపారాలు వెనుక పట్టు పట్టే ప్రమాదం ఉంది. సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు పొందుతారు. ఆర్థికంగా వృద్ధికి అవకాశం ఉంది. మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. ఆదాయం నిలకడగా ఉంటుంది. అనవసర ఖర్చులు పెరుగుతాయి.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1)

ఉద్యోగంలో సానుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. ముఖ్యమైన పనుల్లో జాప్యం పనికిరాదు. వ్యాపారం నిలకడగా ఉంటుంది. సమాజంలో మంచి పేరు సంపాదిస్తారు. కుటుంబ సమస్యల  పరిష్కారంలో అవరోధాలు తొలగుతాయి. నూతన ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తాయి.వాదాలకు, వివాదాలకు అవకాశం ఇవ్వవద్దు.

కన్య (ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

అతి కష్టం మీద ముఖ్యమైన పనులు పూర్తవుతాయి. ఇంటా బయటా కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. ఉద్యోగంలో మంచి ఫలితాలు అనుభవానికి వస్తాయి. వ్యాపారంలో మరింత శ్రద్ధ అవసరం. ఆదాయం బాగా ఉన్నా ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. ఆరోగ్యం పరవాలేదు.

తుల (చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

ఉద్యోగపరంగా కష్టానికి తగ్గ ఫలితం ఉంటుంది. వ్యాపారంలో కలిసి వస్తుంది. అన్ని విధాలా విశేష లాభాలున్నాయి. కొందరు మిత్రుల వల్ల ప్రయోజనం జరుగుతుంది. రాదనుకున్న డబ్బు చేతికి అందుతుంది. ఆర్థికంగా పరవాలేదనిపిస్తుంది. బంధువులతో విభేదాలు పరిష్కారం అవుతాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మనసులోని కోరిక ఒకటి నెరవేరుతుంది. ఆర్థిక లాభాలున్నాయి. గట్టి పట్టుదలతో పనులు పూర్తి చేసుకుంటారు. ఉద్యోగ, వ్యాపారాల్లో పురోగతి ఉంది. కుటుంబంలో ఒక కీలక సమస్య నుంచి బయటపడతారు. స్నేహితుల సహకారం లభిస్తుంది. ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఆర్థిక లావాదేవీలు, స్పెక్యులేషన్‌ల జోలికి పోవద్దు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

నీళ్లు వదిలేసుకున్న బకాయిల డబ్బు అనుకోకుండా చేతికి అందుతుంది. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో చక్కని అవకాశాలు అందివస్తాయి. అధికారులను ప్రతిభతో ఆకట్టుకుంటారు.అనుకున్న పనులన్నీ పూర్తవుతాయి. ఆర్థిక పరిస్థితి పరవాలేదు. నిరుద్యోగులకు దూర ప్రాంతంలో మంచి కంపెనీలో ఉద్యోగం వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

ఆర్థిక పరిస్థితి కాస్తంత గడ్డుగా ఉన్నా ఇతరులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో ఎదురైన సమస్యల్ని తెలివిగా పరిష్కరించుకుంటారు. ఒక ముఖ్యమైన కుటుంబ సమస్య నుంచి బయటపడతారు. మీరు కోరుకున్న చోట ఉద్యోగం లభించే సూచనలున్నాయి. స్నేహితులు మిమ్మల్ని బాగా ఇబ్బంది పెడతారు. ఆరోగ్యం పరవాలేదు.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

రావాల్సిన డబ్బు ఒకపట్టాన చేతికి రాదు. ఖర్చులు పెరిగి ఇబ్బంది పడతారు. వ్యాపారంలో కొద్దిగా మంచి జరుగుతుంది. ఇంటా బయటా కొద్దిగా ఒత్తిడి ఉంటుంది. తలపెట్టిన పనులు చాలావరకు పూర్తి చేస్తారు. కొత్త ప్రయత్నాలు చేపట్టవచ్చు. మిత్రులకు సహాయం చేస్తారు.ఆరోగ్యం పరవాలేదు. ఆర్థిక లావాదేవీలు పెట్టుకోవద్దు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఉద్యోగంలో అంకిత భావం ప్రదర్శించి అధికారులను ప్రసన్నం చేసుకుంటారు.వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో శుభ ఫలితాలున్నాయి. ఆదాయం పరవాలేదు కానీ, ఖర్చులు  పెరగకుండా జాగ్రత్త పడాలి. కొద్దిగా ఆలస్యంగా అయినా మీ ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తాయి. కోరికలు నెరవేరుతాయి. ఆరోగ్యం చాలావరకు పరవాలేదు.